01ATP09F_01ATP09F.qxd 09-07-2025 PM 10:57 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 10 జూలై 2025 పేజీలు : 04

ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

భవిష్యత్ గ్యారెంటీ ఇచ్చేది చంద్రబాబు నాయుడు మాత్రమే

- బీటీపీ అనుకున్న సమయానికి పూర్తి చేసి నీళ్లు అందిస్తాం

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి. వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆ మండల టిడిపి నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటా తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఇంకా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మిగతా 2 లో...

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాలు వచ్చే దెన్నడు

- పుట్టపర్తిలో సత్యసాయి భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు
- సౌకర్యాల లేమితో అధికారులు పడరాని పాట్లు
- శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు టూరిజం చర్యలు ఏవీ..?
- నేడు కొత్తచెరువులో సీఎం చంద్రబాబు పర్యటన..
- పర్యటనకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భారీ ఏర్పాట్లు

అనంతపురం జులై 9 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మండలంలో గురువారం పర్యటించనున్నారు. కొత్త చెరువు మండలంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, శ్రీ సత్యసాయి బాలుర, బాలికల పాఠశాలలో జరిగే మెగ ఆపిటిఎం-2.0(మెగా పేరెంట్ టీచర్స్) కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ పాల్గొంటున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ పాల్గొంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం సర్వశక్తులు వడ్డుతున్నారు. ఇందులో భాగంగా, శ్రీ సత్యసాయి జిల్లాలో కొన్ని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త ఓ ప్రయత్నం చేస్తోంది.



అనంతపురం జిల్లా నుంచి శ్రీ సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పడింది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు శ్రీ సత్యసాయిబాబా పేరును జిల్లాకు నామకరణం చేయడం హర్షం వ్యక్తం అవుతోంది. అదేసమయంలో పుట్టపర్తి కేంద్రంగా కొత్తగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాలు అధిక శాతం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అనుబంధంగా ఉన్న భవనాల్లోనే నడుస్తున్నాయి. పక్కాగా ప్రభుత్వ భవనాలు లేనందున అధికారులు, సిబ్బంది అనేక అవస్థలకు గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి పోయే ప్రజలు కూడా అనేక అవస్థలకు గురవుతున్నారు. పుట్టపర్తితోపాటు కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో వివిధ శాఖలకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఎక్కువ భాగం భగవాన్ మిగతా 2 లో...

నరులకు సేవ చేస్తే నారాయణుని సేవ చేసినట్టే రాజస్థాన్ గవర్నర్ ..

- సర్వ మతాలకు ప్రశాంతి నిలయం వేదిక ..
- మానవతా విలువలతో కూడిన విద్య సత్యసాయి సంస్థలతోనే సాధ్యం

గవర్నర్ కు స్వాగతం పలుకుతున్న ఆర్జే రత్నాకర్

వివరాలు 2 లో...

ముఖ్యమంత్రి పర్యటన సాగేది ఇలా....

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 09, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పేరెంట్ టీచర్ మీట్ (పిటిఎం) కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఇలా కొనసాగనుంది. అధికార వర్గాలు తెలియజేసిన మేరకు ముఖ్యమంత్రి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి ఉదయం 8 గంటలకు ఉండవల్లి నుండి విజయవాడ ఎయిర్పోర్ట్ బయలుదేరి 8:10 కి చేరుకుంటారు. 8 15 గంటలకు విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారు. 9:10 గంటలకు ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి 9:25 గంటలకు కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 9:30 గంటల నుండి 9:50 మిగతా 2 లో...

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వచ్చే దెన్నడు

- కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూపులు
- జిల్లా పర్యటనలో చంద్రబాబు స్పందించేనా
- ఢిల్లీకి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు వెళ్లేదెన్నడు..?
- ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోతే ఆగిపోయే పథకాలు ఎన్నో..!

ఆర్డిటి ఫెర్రర్ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌తో అన్నేఫెర్రర్ (ఫైల్‌ఫోటో)

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో

దశాబ్దాలుగా కరువు వాదనకు గురవుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, రైతులు కూలీలు, ఇతర అన్ని వర్గాలకు కొండంత అండగా నిలబడుతూ వచ్చిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కు ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రావడంలో జాప్యం జరుగుతోంది. ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల కోసం మళ్లీ కొత్తగా ఆర్డిటి దరఖాస్తు చేసుకుని కేంద్ర ప్రభుత్వ సంస్థలు అడిగిన మేరకు నివేదికలు కూడా సమర్పించుకుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని మంత్రులు, ఎంపిల ద్వారా కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తీసుకురావడం, సంబంధిత ఉన్నతాధికారులను కలిసి సత్వరమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, ఇతర ముఖ్యులు గురువారం వస్తున్న నేపథ్యంలో ఆర్డిటిపై తగిన రీతిలో స్పందిస్తారని జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికి ఎంతో చరిత్ర ఉంది. ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులు సామాజిక స్పృహతో 1969లో ఆర్డిటిని ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగా లాభాపేక్ష లేకుండా ఆర్డిటి ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమాలు మిగతా 4 లో...

02ATP27_02ATP27.qxd 09-07-2025 PM 10:33 Page 1

సిలిండర్ పేలి పూర్తిగా కాలిపోయిన బంకు

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

శెట్టూరు, జులై 09 ప్రభాతవార్త

యాటకల్లు గ్రామంలో తమ జీవనోపాధి కోసం. ఒక చిన్న బంకులో ఒక కుటుంబం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి అనుకోకుండా. గ్యాస్ సిలిండర్ పేలి బంకు పూర్తిగా కాలిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న. కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు సంఘటన స్థలానికి చేరుకుని. పరిసర ప్రాంతాల్ని పరిశీలించి బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ తక్షణ సహాయం కింద తన సొంత నిధులనుండి కొంత డబ్బులు బాధితులకు అందజేసి ఈ యొక్క సంఘటన గురించి ఆర్డీవో మరియు డిఎస్పీ. విషయాన్ని తెలిపి వెంటనే దర్యాప్తు చేపట్టి బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆదేశించారు. విషయం తెలుసుకుని తమ కుటుంబానికి బాసటగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

కార్మిక చట్టాల జోలికొస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ

రాయదుర్గం జూలై 9ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను కుదిరించి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు హెచ్చరించారు. బుధవారం కార్మిక హక్కుల పరిరక్షణకై కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గుమ్మగట్ట మండలం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి, కార్మికులతో కలిసి స్థానిక ఆర్డిటి స్కూల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీనిర్వహించారు అనంతరం తాహసిల్దార్ కార్యాలయం వద్ద గంటపాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, కార్పొరేట్ల సేవలో తేలియాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందని అందులో భాగంగానే మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు ప్రమాదకరమని కావున తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీం వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం స్పందించి అనేక సంవత్సరాలుగా కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను కుదింపును ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ అంగన్వాడి వర్కర్స్ టీచర్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సెట్టర్లీడర్లు రుద్రమ్మ చంద్రకళ రాధిక మల్లక్క మెహ్రూన్ ఇంతదితరులు పాల్గొన్నారు.

కనేకల్ బిజెపి మండల ఉపాధ్యక్షులుగా కురుబ నాగరాజు

కనేకల్లు జూలై 09 ప్రభాతవార్త

మండల బిజెపి ఉపాధ్యక్షుని సన్మానిస్తున్న దృశ్యం

కనేకల్లు మండలం బిజెపి మండల ఉపాధ్యక్షులుగా కురుబ నాగరాజును నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కురుబ రాజేష్ తెలిపారు. బొమ్మనహాల్ మండలం నెమకల్ గ్రామంలో బుధవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కురువ రాజేష్ ఇచ్చేసారు.ఈ సమావేశంలో బ్రమసముద్రం కు చెందిన కురుభ నాగరాజు ని బీజేపీ కణేకల్ మండల ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కురుబ రాజేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో క్రమశిక్షణతో నిజాయితీగా పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం లభిస్తుంది అని అన్నారు. బిజెపి పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మండలాల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రజలను రైతులను కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ నాగరాజు ని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనేకల్ బిజెపి నూతన ఉపాధ్యక్షులు కురుబ నాగరాజు మాట్లాడుతూ ఇది నాకు లభించిన గౌరవమే కాక, బాధ్యత కూడా. ఇకపై మండలంలోని ప్రతి పౌరుని సమస్యపై స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా పనిచేస్తాను. నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రాజేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ సమావేశం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. స్థానిక స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ నియామకం కీలకంగా మారనుందని బీజేపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అసెంబ్లీ కన్వీనర్ హీరోజీ రావు కనేకల్ మండలం ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్. అధ్యక్షులు కురువ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పంటలపై అవగాహన అవసరం

వ్యవసాయ సంచాలకులు పద్మజ

కనేకల్లు జూలై 09 ప్రభాతవార్త

రైతులు పండి స్తున్న వేరుశెనగ మొక్కజొన్న కంది పైసల పంటలపై అవగాహన పెంచు కోవాలని రాయదు ర్గం వ్యవసాయ సహాయ సంచాల కులు పద్మజ రైతులకు సూచిం చారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమానికి రాయదుర్గం వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మజ కనేకల్లు మండలంలో గల హనుమాపురం. వరియు హనకనహాల్ గ్రామ రైతు సేవ కేంద్రాల పరిధిలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధరంగాలు అమలపరుస్తున్న టువంటి వివిధ పథకాల గురించి రైతులు సాగు చేస్తున్నటువంటి పంటలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులతో చర్చించారు. ప్రధానంగా రైతులు సాగు చేస్తున్నటువంటి వేరుశనగలు.మొక్కజొన్న.సజ్జ.కంది పంటల పై అవగాహన విత్తన శుద్ధి చేసుకోవడం మరియు ఇత్తిన 30 రోజుల లోపల కలుపు తీసే సమయంలో ఎకరాకు 200 కేజీలు చొప్పున జిప్సం వేసుకోవాలని దాని ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు వినియోగించాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్ బాబు విఏఏ బృందమ్మ .చంద్రన్న సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భవిష్యత్ గ్యారెంటీ ఇచ్చేది చంద్రబాబు నాయుడు మాత్రమే

మొదటిపేజి తరువాయి...

ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి బటన్లు నొక్కాడు తప్ప మరేమి అభివృద్ధి చేయలేదని, ఒక్క నీటి ప్రాజెక్టు కూడా పనులు చేయలేదని, గత ఐదేళ్లు బీటీపీ కాలువ పనుల్లో గంప మట్టి కూడా తీయకుండా ఎక్కడికక్కడ నాశనం చేశారని ఏద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అమలు చేసి నిరూపించుకున్నారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ గ్రామాల్లోకి వెళుతున్నారని ప్రజలు అలాంటి వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని, ఏకంగా రంగయ్య ఎంపీ నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు.. గ్రామంలో ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని, అదే జగన్ ప్రభుత్వంలో ఒకరికి మాత్రమే ఇచ్చారని మహిళలే చెబుతున్నారని అన్నారు. మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు. పలు కాలనీల్లో పర్యటించి మహిళలు రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తల్లికి వందనం ఎంతమందికి వచ్చింది, పింఛన్లు రాని వారు, నూతన ఇళ్ల కోసం సచివాలయం వెళ్లి దరకాస్తు చేసుకోవాలని, సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటన సాగేది ఇలా....

మొదటిపేజి తరువాయి... గంటల వరకు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఇష్టాగోష్టి నిర్వహిస్తారు. 9:55 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మెగా పేరెంట్ టీచర్ మీట్ సభలో పాల్గొంటారు. ఒంటిగంటకు కొత్తచెరువులోని బాలుర జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను సందర్శించి అక్కడినుండి పుట్టపర్తి ప్రశాంత నిలయం కు 1:15 గంట లకు చేరుకుంటారు. 02:15 గంటల వరకు ప్రశాంతి నిలయంలో గడిపిన అనంతరం అక్కడి నుండి బయలుదేరి 02:25 గంటలకు శ్రీ సత్య సాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. 02:35 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 3:30 గంటలకు విజయవాడ విమానాశ్రయం కు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

నరులకు సేవ చేస్తే నారాయణని సేవ చేసినట్టే రాజస్థాన్ గవర్నర్ ..

పుట్టపర్తి రూరల్ జూలై 9 ప్రభాతవార్త :

ప్రశాంతి నిలయంలో ప్రసంగిస్తున్న గవర్నర్.

మొదటిపేజి తరువాయి... నరులకు సేవ చేస్తే నారాయణ సేవ చేసినట్టే అని రాజస్థాన్ గవర్నర్ శ్రీహరి బాబు కిషన్ రావు బాగ్ దే పేర్కొన్నారు. ప్రశాంతి నిలయంలో నిర్వహిస్తున్న కాల్ ఫర్ యూనివర్సల్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ గవర్నర్ హరిబాబు కిషన్ రావు బర్డే, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ భగవాన్ కరాడ్‌లు పాల్గొన్నారు. గవర్నర్ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమిషం పాండే ప్రారంభ ఉపన్యాసం నిర్వహించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ భగవాన్ చేపట్టిన మార్గం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలైన అనంతపురం జిల్లా మరియు ఇతర ప్రాంతాలకు తాగునీటి ప్రాజెక్టు మకుటం లాంటిది అన్నారు. దేశ అభివృద్ధికి విలువలకు పుట్టపర్తి వెన్నుముకల నిలిచిందన్నారు. నేటి విచ్ఛిన్నమైన ప్రపంచంలో భగవాన్ మానవతా పంచిన విలువలు మాత్రమే వ్యక్తిని ఉద్ధరిస్తాయి అన్నారు. భగవాన్ రచన భగవద్గీత సారాంశం ఒకటేనని పేర్కొన్నారు. అనంతరం సత్యసాయి విద్యార్థుల భజన కార్యక్రమంలో ఉదయం విడుదలకు ముగిశాయి. తిరిగి సాయంత్రం సాయి కులం సభ మండపంలో గత నాలుగు రోజుల్లో నిర్వహిస్తున్న సమ్మర్ కోర్సు ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సంస్థలు ఆల్ ఇండియా అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది సాయి యువత సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాలు వచ్చే దెన్నడు

మొదటిపేజి తరువాయి... శ్రీ సత్యసాయి బాబా నిర్మించిన భవనాల్లోనే కార్యాలయాలు ఉన్నాయి. స్వచ్ఛందంగా ప్రభుత్వ కార్యాలయాలు నడుపు కునేందుకు శ్రీ సత్యసాయిసి సెంట్రల్ ట్రస్ట్ వారు తాత్కాలికంగా అనుమతి ఇచ్చినప్పటికీ అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ భవనాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. ఈవిషయంలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు తగిన చొరవ తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్ర మైన పుట్టపర్తికి మడకశిర తదితర అన్ని ప్రాంతాల నుంచి లింక్ రహదారులు ఇంకా పకడ్బందీగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ఆ దిశలో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ పూర్తిచర్యలు తీసుకోవాల్సి ఉంది. అదే సమయంలో పుట్టపర్తి మండలంలోని కప్పలబండ ఏపిఐఐటి ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించేం దుకు 100 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ భూసేకరణ జరిగిందని ఇప్పటికీ కప్పల బండ పారిశ్రామిక వాడలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పెద్ద పరిశ్రమలు రాలేదని, ఈవిషయంలో సీఎంస్పందించాలని నిరుద్యోగ యువత కోరుతోం ది. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, మడకశిర, పెనుకొండ, తదితర అన్ని నియోజకవర్గాలకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద చెరువులకు నీరు వెళ్లే విధంగా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే హంద్రీనీవా కాలువ పనులకు, హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కాలువ పనులు లైనింగ్ పనులతోపాటు హంద్రీనీవా కాలువ నుంచి చెరువులకు నీళ్లు సజావుగా వెళ్లేందుకు హంద్రీనీవా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకునే విధంగా సీఎం ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించి కాలువల్లోనూ, చెరువుల్లోనూ ఉపాధి హామీ పథకం ద్వారా కూడా పనులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అదే సందర్భంగా బుక్క పట్నం చెరువు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అతిపెద్ద చెరువుగా గుర్తింపు ఉంది. ఈ చెరువుకు సంబంధించి చెరువు నీట మునిగిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇచ్చే విషయంలో జాప్యం జరుగుతోందని, దాదాపు 400 మంది రైతులు ఈ విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో వచ్చే నవంబర్‌లో భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది అభినందనీయమే. ఇదే సమయంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వ పరంగా టూరిజం శాఖ, ఇతర శాఖలు గట్టి చర్యలు తీసుకోలేదని పుట్టపర్తిలో కొన్ని ఏరియాల్లో డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేదని అభిప్రాయం ఉంది. ఇందులోభాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని సత్యసాయి భక్తులు కోరుతున్నారు.

కార్మిక సంఘం ర్యాలీ

హిందూపురం జులై 09 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం తూము కుంట పారిశ్రామి కవాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇది కొనసాగితే కార్మికులు బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని కార్మికులు ఎన్నో పోరాటాలుచేసి సాధించుకున్న హక్కులనుకాలరాయడం సరికాదని అన్నారు.

సంక్షేమ పథకాలు అందుతున్నాయా అమ్మా- ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జూలై 09ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అమ్మా అంటూ లబ్ధిదారులను ఇంటింటికివెళ్లి ఏమేరకు ప్రభుత్వసంక్షేమ పతకాలు చేరుతున్నాయో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటున్నాడు. సుపరిపాలనలో తొలి యేడాది కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన రాయదుర్గం పట్టణంలో 7వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం తదితర పథకాలపై ఆరా తీస్తున్నారు. లబ్ధిదారులు ఎవరైనా తమకు అందలేదని చెబితే.. వెంటనే సంబంధిత అధికారులతో అందుకు కారణాలపై ఆరాతీస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు సాంకేతిక, ఇతరత్ర కారణాలతో అందకపోతే వెంటనే వారికి తదుపరి తప్పకుండా అందాలని అక్కడికక్కడే ఆదేశిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలమేరకు అందుకుంటే ఆ విషయాన్ని వివరిస్తున్నారు. సుపరిపాలనతో చేపట్టిన పథకాలు గురించి ప్రచురించిన కరపత్రాలను ప్రజలకు అందచేస్తూ... పేదరికంలేని సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలియచేస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే తమ ఇంటి వద్దకు వచ్చి యోగక్షేమాలు విచారించటం, పిల్లలను ఆప్యతగా పలకరిస్తున్నడటంపట్ల ప్రజానీకం సంతృప్తి వ్యక్తపరుస్తోంది. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు,డబ్బిడి శివ, గాజుల వెంకటేషులు, పురుషోత్తము, హనుమంతు, బుల్లారి జ్యోతి,పూజారి తిప్పాయ్య,కడ్డిపూడి మభూ, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కలిగి ఉన్న ముగ్గురి అరెస్ట్

హిందూపురం జులై 9 ప్రభాతవార్త

స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేళాపురం క్రాస్ నందు దాసరి భరత్ కుమార్ అను వ్యక్తి నుండి బెంగుళూరు విస్కీ 60 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను, లేపాక్షి మండలం నందు గంగప్ప నుండి 6 లీటర్ల కల్తీ కల్లు సొంతంగా తయారు చేసి అమ్ముతుండగా, చంద్రశేఖర్ అను వ్యక్తి వద్ద 10 మద్యం బాటిల్స్ ఉండగా ఈ ముగ్గురు వ్యక్తుల మీద మూడు కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. కల్తీ కల్లు కలిగి ఉన్నా, అమ్మినా, తయారు చేసిన కఠిన చెర్యలు తీసుకోబడునని, అలాగే బెల్టు దుకాణలకు మద్యం సరఫరా చేయరాదని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం నందు ఎస్ఐలు పృథ్వి, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, విశాలాక్షి పాల్గొన్నారు.

మలుగూరులో సుపరిపాలనలో తొలి అడుగు

పాల్గొన్న ఎమ్మెల్యే పిఏ తదితరులు

హిందూపురం జులై 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండలంలోని మలుగూరులో బుధవారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ రాము ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ అధికార కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి - సిఐటియు

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

చిలమత్తూరు, జూలై 9 ప్రభాతవార్త

లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయా లని సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో చిలమత్తూ రు మండల కేంద్రం లో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు 8 గంటల పని వ్యవస్థను 12 గంటలకు పెంచే యత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అసంఘటిత కార్మికుల కోసం చట్టం రూపొందించాలని వారు కోరారు. బ్యాంకు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, బ్యాంకు ఉద్యోగులకు సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్పోరేటర్లకు లాభాలు చేకూర్చడమే మోడి ప్రభుత్వ లక్ష్యమని వారు ఆరోపించారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన తెలంగాణ ఆర్టీసి ఎండి సజ్జనార్

లేపాక్షి, జూలై 9 ప్రభాతవార్త

సజ్జనార్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి ఎండి సజ్జనార్ దంపతులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయ విశిష్టత తెలుసుకొని దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ అతిథి మర్యాదలతో పట్టు శాలువాతో సజ్జనార్ దంపతులను ఘనంగా సత్కరించారు. వారి వెంట లేపాక్షి ఆలయ ఇఒ నరసింహమూర్తి, మండల ఉపాధ్యక్షుడు అంజన ండ్డి తదితరులు వున్నారు.

సవితమ్మతోనే అభివృద్ధి సాధ్యం

కరపత్రాలు చూపుతున్న నాయకులు

పరిగి జూలై 09 ప్రభాతవార్త

బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత తోనే పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని పరిగి మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి అన్నారు. బుధవారం పరిగి మండలం కొడిగెనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో మంత్రి సవిత ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి, తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి సంక్షేమం చేపట్టామని అన్నారు. గ్రామ గ్రామాన సిసి రోడ్లు, బీటీ రోడ్లు, విద్యుత్ వీధి దీపాలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకి మంత్రి సవిత శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో ఎంతోమంది నిరుపేదలకు మంత్రి సవిత సహాయపడుతోందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వచ్చే నాలుగేళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులు కాలరాసే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

-దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.వి.నాయుడు -ఉరవకొండలో భారీ ప్రదర్శన, ప్రధాన కూడలిలో మానవహారం

ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త

ఐసీడీఎస్ కార్యాలయంవద్ద ఆందోళన చేస్తున్న సీఐటీయు నాయకులు

కార్మిక హక్కులను కాలరాసే 4 కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా

03ATP09_03ATP09.qxd 09-07-2025 PM 11:09 Page 1

లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలి - సిఐటియు నేతలు

రాప్తాడు, జులై 9 ప్రభాతవార్త

బిజెపి ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్మికులకు భంగం కలిగించే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని. అంగన్వాడి ఆశ పంచాయతీ కార్మికులు. హమాలీలతో సీఐటీయు ఆధ్వర్యంలో బుధవా రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజ నేయులు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు అరుణ మాట్లాడు తూ.. కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టా లన్నీ బ్రిటిష్ కాలం నుంచి కార్మికుల పోరాడి సాధించుకున్నవే ఇది సమరశీల కార్మిక వర్గ చరిత్ర ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మికు వర్గం నేటికీ సతమతమ వుతుంది ఇప్పుడున్న కార్మిక హక్కులకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అనచడానికి తమ దోపిడీ తీవ్ర చేయడానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. కోవిడ్ కాలంలో ప్రజలంతా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కర్ఫ్యూలో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్న కాలంలో అకస్మాత్తుగా ఈ కోడ్‌లు ప్రత్యక్షమయ్యాయి. పార్లమెం టులో నామ మాత్రం చర్చ కూడా జరగలేదు. బిజెపి కేంద్ర ప్రభుత్వ బిల్లులకు కాంగ్రెస్ టిడిపి వైయస్సార్ సీపీ లు పూర్తిగా మద్దతు ఇచ్చాయి పార్లమెంటులో వామపక్షాలు, డీఎంకే మాత్రమే వ్యతిరేకించాయి సరళీకరణ విధానాలు అమలులో భాగమే లేబర్ కోడ్స్‌ను కార్మిక వర్గంపై రుద్దడం పెట్టుబడుదారులు అత్యంత లాభాలు అర్చించే క్రోని క్యాపిటలిజం అమల్లో ఉంది అత్యధిక లాభాలు గడించడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు ఏదో ఒక మేరకు ఆటంకంగా ఉన్నాయి. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని మార్చి లేబర్ కోడ్స్‌ను తెచ్చింది. ఈ కోడ్స్‌ను తెచ్చే ముందు కార్మిక చట్టాలపై బీజేపీ ప్రభుత్వం పెద్ద ప్రచారం చేసింది. పాత కార్మిక చట్టాలన్నీ పాత చింతకాయ పచ్చడి మారిన పరిస్థితులకు అనుగుణంగా లేవు బ్రిటిష్ కాలం నాటి చట్టాల లోపాలను తొలగించి యావత్ కార్మిక వర్గానికి ఉపయోగపడే లేబర్ కోడ్స్ తెచ్చామని జాతీయ మీడియాలో బిజెపి బడాయి కబుర్లు చెప్పింది. అందు కోసమే కార్మికులకు గుదిబండలా తయారవుతున్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియ జేశా రు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యద ర్శులు చంద్రశేఖర్ రెడ్డి,, పోతలయ్య సిఐటియు నియోజకవర్గ నాయకులు పుష్పరాజు ఓబులయ్య అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు అరుణ, సూర్య కళా శ్రీదేవి ఓబులమ్మ ఎల్లమ్మ లక్ష్మిదేవి సావిత్రి, భారతి, విజయలక్ష్మి, లక్ష్మిదేవి, మల్లేశ్వరమ్మ, ఆశ వర్కర్ నాయకురాలు గాయత్రీ, నాగేంద్రమ్మ, రామేంద్రమ్మ, అనిత, చంద్రకళ, హమాలీలు గోపాల్, ఆదినారాయణ పంచాయతీ కార్మికులు, రాజప్ప, కృష్ణయ్య, ఓబులపతి, ఓబన్న, చిన్న మరక, పెద్ద మరక, లక్ష్మిదేవి, అంగ న్వాడి ఆశ పంచాయతీ కార్మికులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు

నిరసన వ్యక్తం చేస్తున్న వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు

కార్మికుల సమస్యలపై వైసిపి నిరంతర పోరాటం
- వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 9 ప్రభాతవార్త

కార్మికుల సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పేర్కొన్నారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నిర్వహించిన కార్మికుల సమ్మెల్యే వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ పాల్గొంది. ఈ సందర్భంగా వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎన్నో పోరాటాలు చేసి దక్కించుకున్న కార్మికుల హక్కులు, చట్టాలను రద్దు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. అదే విధంగా రాష్ట్రంలో చంద్రబాబు సైతం కార్మికుల పని గంటలను 10 గంటలకు పెంచేలా నిర్ణ యాలు తీసుకోవడం సిగ్గు చేటన్నారు. గతంలో వైసిపి హయాంలో కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని, నేటి కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేయ డం కార్మికుల పట్ల వారికున్న నిర్లక్ష్య భావానికి నిదర్శన మన్నారు. కార్మికుల హక్కు లను కాపాడేందుకు వైసిపి ట్రేడ్ యూనియన్ నిరం తరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్‌పీరా, జిల్లా నేతలు సంపంగి రామాంజినేయు లు, రాజారత్నం, అనిల్‌కుమార్‌గౌడ్, ప్రకాష్, హుస్సేన్, రామాంజి, కాకర్ల శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, వైసిపి నాయకులు సంగమేష్, మణి, శంకర్, నారాయణ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ర్యాలీలో వైసిపి ట్రేడ్ యూనియన్ నేతలు

పార్టీ బలోపేతం దిశగా కృషి చేయండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జులై 9 ప్రభాతవార్త

పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలుగా నియమితులైన చుక్కలూరు దిలీప్‌రెడ్డి, జింకల రామాంజినేయులు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరాలు, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. తమకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించడంతోపాటు రాబోయే రోజుల్లో గుర్తింపును ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్య త పదవులు పొందిన వారిపైనే ఉందని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు చేకూరిందని, నేడు అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం మోసం చేసింద న్నారు. కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులకు భయపడం దన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నేతలతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనంతను సన్మానిస్తున్న దిలీప్‌రెడ్డి

పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద 11వ తేదీన మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పిలుపు

అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 4వ తేదీ నుండి పదవ తేదీ వరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు కార్యక్రమాలు విజయవంతం చేసుకుని ఈ నెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్ర మానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం నగర ంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. డిగ్రీ ఇంజనీ రింగ్ ఫీజీ పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడలేదు అవి పడి తేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు తెలి యజేస్తున్నారు. కళాశాలల్లో నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలి అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 6400 కో ట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్న త చదువుల దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత పద్ధతుల్లోనే కొనసా గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు సాయి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

జయప్రదంగా కార్మికవర్గ సమ్మె

నార్పల జులై 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె జయప్రదంగా బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీని మానవహారాన్ని నిర్వహించారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకు రాలు శ్రీదేవి రామాంజనమ్మ గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బాలాజీ నాయక్, ప్రభుదాస్ నాయకులు నడిమి దొడ్డి రామాంజనేయులు దేవక్క మహమ్మద్ రఫీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం పార్లమెంటులో కార్మిక చట్టాలు మార్పు చేస్తూ 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చింది.కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్సు అనుగుణంగా ఫ్యాక్టరీస్చట్టం, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసింది. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలి. స్కీమ్ వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించాలి. లేబర్ కోడ్స్ను రద్దు చేయాలి. కనీస పెన్షన్ రూ.9,000లు చెల్లించాలి. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600లు చెల్లించా లి. పట్టణ ప్రాంతాలలోనూ ఉపాధి హామీ అమలు చేయాలి. కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలి. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమేస్కేల్ అమలు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్లను బిగించరాదు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులో పనిచేయించుకునేందుకు యాజమాన్యాలకు స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టంలో తెచ్చిన సవరణలను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదంగా జరిగింది. మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు మరింత సమరశీలంగా చేయాలని పిలుపు నిచ్చారు.

ర్యాలీ చేస్తున్న కార్మిక వర్గం

గ్రామంలో పొలం పిలుస్తోంది

రాప్తాడు, జులై 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం రైతు సేవ కేంద్రం రైతు సేవ కేంద్రం రెండువ కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అగ్రికల్చర్ అధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటల బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇందుకుగాను రైతులు మూడు రకాలుగా అనగా బ్యాంకులలో రైతులు రుణం రెన్యూవల్ ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా కానీ, రైతులు స్వయంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్ నందు పంటల బీమాను నమోదు చేసుకోవ చ్చు. రైతులు ప్రీమియం చెల్లించేందుకు వెళ్లేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, మొబైల్ నెంబర్ తీసుకువెళ్లాలి. కౌలు రైతు అయితే దిదిళిది కార్డు మరియు పంట ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకెళ్లాలి. పంటల వారీగా రైతు చెల్లించా ల్సిన బీమా ప్రీమియం వివరాల మేరకు వాతావరణ ఆధారిత భీమా.. పత్తి 1140, వేరుశన 640, దానిమ్మ 3750, చీని 2,750, టమాటో 1600, అరటి 3000, దిగుబడి ఆధారిత బీమా, కంది 80, వరి 164, జొన్న 84, మొక్కజొన్న 132, ఆముదం 80, ఎర్ర మిరప 576, అన్నదాత సుఖీభవ సంబంధించి అర్హత ఉన్న అంతర్జాలంలో అనర్హులుగా కనిపించిన రైతులు తిరిగి రైతు సేవ కేంద్రలో ఆన్‌లైన్‌లో అర్జీలు పెట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిం చింది. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉందా లేదా అనే విషయం తెలుసుకోవడానికి రైతులు రైతు సేవ కేంద్రంలో లేదా అంతర్జాలంలో తెలుసుకోవచ్చును. అర్హత ఉన్నటువంటి రైతుల జాబితాని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచడం జరిగినది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దివ్య, ఎఇఓ రంజిత, విహెచ్ఎ సోనియా, విఎఎ శ్రీనివాసులు, ఎంపిఇఓ పద్మ, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఘన స్వాగతం

పుట్టపర్తి (కల్చరల్), జూలై 9 ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రాత్రి పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకున్న కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ కు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఘనంగా స్వాతం పలికారు. స్థానిక శాంతిభవన్ అతిథిగృహం వద్దకు కేంద్రమంత్రికి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ఆర్. జె. రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి గురువారం ప్రశాంతి నిలయంలో ఉదయం 8:30 నుండి 10: 30 గంటల వరకు నిర్వహించనున్న గురుపూ ర్ణిమ వేడుకల్లో పాల్గొనను న్నారు. 10:30 నుండి 1:45 గంటల వరకు ప్రశాంత నిలయంలో గడపనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అనం తరం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు నిర్వ హించే సమీక్ష సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొంటా రని తెలియజేశారు. 03:05 గంటలకు శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు రైతులు మరియు స్వయం సహాయ సంఘాల సభ్యులతో ముఖాముఖి చర్చించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 03:30 గంటలకు అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 6:15 గంటలకు బెంగళూరు విమానాశ్రయం చేరుకొని ఉన్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

తరిమెల ప్రాథమిక వైద్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు - తరిమెలపిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధాన మంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా 73 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ 3వ నెలలోనే వైద్య సిబ్బంది వద్ద నమోదు చేయించుకుని టిటి ఇంజెక్షన్ వేయించుకుని ప్రతి నెల క్రమం తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, రెండు సార్లు స్కానింగ్‌కూడా చేయిం చుకోవచ్చన్నారు. అనంతరం వారికి రక్త హీనతపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారం తీసుకుని వాడాలన్నారు. వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మే రకు తరిమెల తెలుగుదేశ ంపార్టీ నాయకులు దండు విజయ్‌కుమార్ ఆధ్వ ర్యంలో ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ గ్రేసి లలిత, సూపర్‌వైజర్ నాగమ్మ, ల్యాబట్ టెక్నీషియన్ తిప్పేస్వామి, హెల్త్ ప్రొవైడర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న వైద్యులు

2బాలాజీ ఫార్మసీ కళాశాలలో అల్ట్రాసౌండ్ ఆధారిత ఫార్మసీ శాస్త్ర సదస్సు

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో

ఆనందపూరంలో ఉన్న బాలాజీ ఫార్మసీ కాలేజ్ ప్రాంగ ణంలో 09-07-2025న నిర్వహించిన శాస్త్రీయ కార్యక్రమం విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తి పెంచింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎడ్యుకేషనల్ స్పీకర్ డాక్టర్ వెంకట నెర్లపాటి "అల్ట్రాసౌండ్ గైడెడ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌జెక్షన్ క్లీనికల్ సైన్స్ అనేది ఫార్మసీలో కొత్త దారితీస్తుంది " అనే అంశంపై విస్తృతంగా వివరణ ఇచ్చారు. డాక్టర్ నెర్లపాటి తమ ప్రవచనంలో మెడికల్ టెక్నాలజీలో ఏర్పడుతున్న మార్పులను, ఫార్మసీ రంగంలో అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు ఎలా అవలంబించాలో వివరించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పొందడంతోపాటు పరిశోధనాపరమైన ఆలోచనలకు ప్రోత్సాహం లభించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ ఎడ్యు కేషనల్ సొసైటీ చైర్మన్ డా. పల్లె వెంకటకృష్ణ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన సాంకేతికతపై అవగాహన కల్పించడానికి కాలేజ్ ఎప్పుడూ ముందుండేదన్నారు. అలాగే మెనేజ్‌మెంట్ రిప్రజెంటేటివ్ శ్రీ క్రాంత్‌రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల టీమ్‌కు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రముఖ ఎడ్యుకేషనల్ స్పీకర్ వెంకట్ నేర్లపాటి

నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె

బుక్కరాయసముద్రం జూలై 9 ప్రభాతవార్త

నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో బుదవారం సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు తిరుపాల్ ముఖ్యఅతిథులుగా హాజరైనారు. బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయం నుండి గ్రామ పం చాయితీ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి యూనియణ జిల్లా కోశాధికారి కాత్యాయని అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని స్కీం వర్కర్లకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని పంచాయితీ వర్కర్లకి ఫిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పి ంచాలని ఆటో కార్మికులకు నష్టం చేకూర్చే21 జీవో రద్దుచే యాలని ఆటో హమాలీలకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశా రు. ఈ సమ్మెలో పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు కుళ్ళాయప్ప, సిఐటియు మండల కార్యదర్శి సి. నాగేంద్ర,రైతుసంఘం మండలకార్యదర్శి శ్రీనివాసులు, పంచాయితీ కార్మి క నాయకులు ఎర్రకొండప్ప,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నా గలింగమయ్య,వ్యవసాయ కార్మిక సంఘం పుల్లయ్య రైతు సంఘం నాయకులు సంజీవరెడ్డి,వెంకట కొండ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నెట్టికంటయ్య, అంగన్వాడి సంఘం నాయకులు కాత్యాయని, సుభాషిని, రత్నమ్మ, విమల, సుజాత,గీత లక్ష్మి దేవి,వెంకట లక్ష్మి,పంచాయితీ కార్మికులు నాగరాజు, నాగేంద్ర, ఆటో కార్మికులు చిరంజీవి,సూరి,శీనా హమాలీలు తదితిరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మినీ ట్రక్ ఎస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్ - 1250 టచ్ పాయింట్లు లేదా ఆన్లైన్ బుకింగ్ సౌలభ్యం

అనంతపురం కల్చరల్, జులై 9 ప్రభాతవార్త

టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభి ంచడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరి వర్తన యుగానికి నాంది పలికింది. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రార ంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నతమైన విలువను అందిస్తుంది. కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం (సిఎన్జి + పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియం ట్లలో లభిస్తుంది. ఇది వినియోగదారులకు వారి వ్యాపార అవసరాలకు అనువైన ఉత్పా దనను ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్ పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్లైన్ అమ్మ కాల ప్లాట్ఫామ

04ATP09_04ATP09.qxd 09-07-2025 PM 10:52 Page 1

ప్రజల వద్దకే కూటమి పాలన - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని - ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన ఎమ్మెల్యే అమిలినేని - రైతులకు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తాం

బ్రహ్మసముద్రం జూలై 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసు కున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్య లు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలనకు తోలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు అధ్యక్షతన మండ లంలోని ఎస్ కొండాపురం ఎరడికేర పాల వెంకటాపురం గ్రామా లలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు బుధవారం సుపరి పాల నకు తొలి ఏడాది పూర్తయినం దున ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకా లు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ప్రజల ఇంటి వద్దకు వెళ్లి కుటుంబంలో కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలనలో వారికి అందిన సంక్షేమ ఫలాలు తల్లికి వందనం అందిందా లేదని అడిగి తెలుసుకున్నారు ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు అనంతరంఎరడికేర గురు తిప్పేరుద్ర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ప్రజలు కార్యకర్తల మధ్య సామాన్య పౌరునిగా కూర్చొని ఎరడికేరలో వారి సమస్యలు తెలుప మని అడగగా మాముడూరు నుండి పడమటి కోడిపల్లి మీదుగా పోలేపల్లికి వెళ్ళు రహదారి 2005లో వేశారని ఇప్పటివరకు ప్రజలు అర్హదారిలో వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రహదారిని వేయాలని కోరా రు ఎరడికేర గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా

ప్రజలతో వారి ఇంటి వద్ద ప్రభుత్వ తీరును తెలుసుకుంటున్న దృశ్యం

ఏరడీకేరా అంగన్వాడి భవనమును ప్రారంభిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో ఒక్కో ఇంట్లో నలుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగు తుందన్నారు.. పలు కాలనీల్లో పర్యటించి మహిళలు రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసు కున్నారు.. తల్లికి వందనం ఎంతమందికి వచ్చింది, పింఛన్లు రాని వారు, నూతన ఇళ్ల కోసం సచివాల యం వెళ్లి దరకాస్తు చేసుకోవాలని, సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటిం టికి వెళుతుంటే వారు ఎమ్మెల్యే, అధికారులతో కలసి వచ్చారని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. అధికా రులు కూడా ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తున్నారని తెలిపారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని ప్రజల సమస్యలు తమ దృష్టికి తెస్తే అధికారులతో కలిసి సమస్య పరిష్కరిస్తానని ప్రజలకు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నితిన్ గడ్కరి దృష్టికి మరువకొమ్మ బ్రిడ్జి సమస్య

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

జాతీయ రహదారి నుంచి శింగనమలకు పోవు రహదారి విషయమై ఎంపి అంబికా లక్ష్మినారాయణను బుధవారం టిడిపి మండల నాయకులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి శింగనమల మరువకొమ్మ అండర్ ప్రాసెస్ బ్రిడ్జి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. తొందరలోనే అండర్ పాస్ బ్రిడ్జి మంజూరు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆది నారాయణ, సీనియర్ నాయ కులు గోరంట్ల మారుతి నా యుడు, సి.వెంకటేష్, చిన్న నాగముని, బండమీద పల్లి చెన్నయ్య, ఆకులేడు నాగభూ షణం, రవిశంకర్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

డంపింగ్ యార్డ్ తరలించపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్

- మరి మాట తప్పి ఎలా పోటీ చేశావ్.. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న...నారాయణపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

అనంతపురం రూరల్, జులై 09 ప్రభాతవార్త :

అనంతపురం నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ నుతరలించక పోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలోని ఏ.నారాయణపురం పంచాయతీలో ఆయన సుపరి పా లన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిం చి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలం లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక మంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు మంచి స్పందన కనిపించింది. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. అంతే కాకుండా రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఇప్పటికి 8.50 లక్షలు ఉద్యోగాలుకూడావచ్చాయన్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి డంపింగ్ యార్డ్తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేశారని అయితే మాట తప్పి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేశారన్నారు.అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలి స్తామని ఆయన స్పష్టం చేశారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ ం, 80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తా మన్నారు. నారాయణ పురంప ంచాయతీలోని ఈ ఏడాదిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ ఈజి ఎస్ నిధులతో మ రో రెండు కోట్ల రూపాయల ప నులు చేపట్టినట్లు వివరించారు. నారాయణపురం పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చే ందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా ఉపా ధ్య క్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల రఘు, బాలా, ఈశ్వరయ్య, వడ్డే హరి, వెంకట లక్ష్మీ, వరాలమ్మ, హాజీ, నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, జయరాం నాయక్, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు, టీడీపీ నాయకులు పళ్ల ఆదినారాయణ , హాజీవాలి, రఘు, భాగ్యరాజు, శారదమ్మ, వెంక టలక్ష్మి, వరాలు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూపరి పాలన తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం.

సాంకేతిక లోపం సేవలకు అంతరాయం...!

8, 9 వార్డు సచివాలయాల్లో మొరాయించిన కంప్యూటర్లు - పట్టించుకొని మున్సిపల్ అధికారులు - ఇబ్బంది పడుతున్న ప్రజలు

హిందూపురం టౌన్ జులై 09 ప్రభాతవార్త

సాంకేతిక లోపం కారణంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డుల సచివాలయాల్లో కీలక సేవలు తాత్కా లికంగా నిలిచిపోయాయి. 8 9 వార్డుల సచివాలయాల్లో కంప్యూ టర్లు గత 15 రోజులుగా చెడిపోవడం వల్ల ఇటు ప్రజలు ఆటో సచివాలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తు తం తల్లికి వందనం పథకంకు అన్ని అర్హతలు ఉండి పథకం అంద నివారు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది అయితే సదరు ఫిర్యాదులు సచివాల యాలలోని చేయాల్సి ఉంది దీంతో తల్లికి వందనం పథకం గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రజలు సచివాలయాలకు వచ్చి వెనుదురుతు న్నారు. అదేవిధంగా సచివాలయం ద్వారా అందించే కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇతరత్రా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కం ప్యూటర్లు మొరాయించిన సంగతి మున్సిపల్ అధికారులకు తెలిపిన ప్పటికీ కార్యాలయ అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదని సచివాలయ సిబ్బం ది తెలిపారు. ఇదిలా ఉండగా సెల్ ఫోన్ ద్వారా గ్రీవెన్స్ ఫిర్యాదులను సచివాల య సిబ్బంది స్వీకరించి పంపుతున్నారు. ఫిర్యాదుల రిసిప్ట్, ఇతరత్రా సర్టిఫికెట్ల పంపిణీకి కంప్యూటర్లు పనిచేయకపోవడంతో సచివాలయ సిబ్బంది మరో సచివాలయానికి వెళ్లి ప్రింట్ అవుట్లు తీసుకొని వస్తున్నారు, దీని కారణంగా ప్రజలకు అందాల్సిన సేవల్లో, అం త రాయంతోపాటు ఆలస్యం అవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు తల్లికి వందనం పథకం అందని వారు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసుకోవాలి లేకపోతే అన్ని అర్హతలు ఉండి కూడా తల్లికి వందనం పథకాన్ని కోల్పోవాల్సి వస్తుంది సచివాలయాల ద్వా రా ముఖ్యమైన సేవలు అందిస్తున్నప్పుడు మున్సిపల్ శాఖ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉంటుంది. గత 15 రోజులుగా సేవలకు అంతరాయం ఏర్పడినప్పటికీ అధికా రుల సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి కంప్యూటర్లు రిపేర్ చేయించాలని సచివాలయ సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

8,9 వార్డుల సచివాలయాలు

మొరాయించిన కంప్యూటర్లు

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి.. వినాశనం సృష్టించారు

ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండూ అందిస్తున్నాం పూలకుంటలో సుపరిపాలన కార్యక్రమంలో పరిటాల సునీత...పరిటాల రవీంద్ర మెమోరి యల్ ట్రస్ట్, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభం

అనంతపురం రూరల్, జులై 09 ప్రభాతవార్త :

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే.. అం తటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటిం టికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలో అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను సందర్శిం చారు. బీసీ కాలనీలో సిసి రోడ్లు వేయా లని ఎమ్మెల్యే సునీతకు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయ కుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు వాపోయారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిస్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి... వారం రోజుల్లోపు సమస్య పరిష్కరిం చాలని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో అక్కుల రెడ్డి అనే టీడీపీ నాయకుడు మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలని పరామ ర్శించారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ మరియు చియ్యే డు సాయినాథ్ రెడ్డి ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగు నీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వస తులు గురించి కూడా పట్టిం చుకోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను కూడా ఆపేసి ప్రజలను తీవ్ర ఇబ్బం దులకుగురిచేశార న్నారు. కమీషన్లు ఇస్తేనే పను లు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిం దన్నారు. ఏడాది కాలం లోనే రాప్తాడు నియోజ కవర్గ వ్యా ప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయ న్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామని ఇదే నెలలో అన్న దాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు ఆర్థికసాయ ంఅందుతుం దన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తమవుతోం దని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృ ద్ధి చేసి చూపిస్తామన్నారు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు మెగా పీటీఎం 2.0లో పాల్గొనాలి

- మీ పిల్లల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం ఇది.. ఎమ్మెల్యే పరిటాల సునీత - మెగా పీటీఎంకి ఎమ్మెల్యే సునీతకు విద్యాశాఖ అధికారుల ఆహ్వానం - ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండకూడదని ఆదేశం - గ్రీన్ పాస్ పోర్ట్ గురించి అవగాహన కల్పించాలని సూచన

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెస్తోందని.. అందులో భాగంగా నిర్వహించే మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఎస్ఎస్ఏ పీఓ శైలజ ఇతర అధికారులు ఎమ్మెల్యే సునీతను అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌కు ఆహ్వానం పలికారు. అలాగే గ్రీన్ పాస్ పోర్టులను ఆవిష్కరించారు. గురువారం రోజు చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. మెగా పీటీఎం2.0ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతం గా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు పండగ వాతావర ణంలో ఈ సమావేశాలు ఉంటాయన్నారు. ఇతర పనులు ఉన్నాయని.. తల్లి దండ్రులు ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావద్దన్నారు. ఇక్కడ మీ పిల్లలకు సంబంధించిన అనేక విషయాలు, ప్రభుత్వం విద్యా పరంగా చేస్తు న్న కార్యక్రమాలు తెలుసుకునే అవకాశం ఉంటుం దన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఒక్కరోజు సమయం కేటాయించాలన్నారు. పిల్లల ప్రగతి నివేదికలను మీకు తెలియడంతో పాటు ఆట లు, సాం స్కృతిక, ఇత రత్రారంగాల్లో కనబరి చిన ప్రతిభ గురించి తెలుసు కుంటా రన్నారు. ఆరోగ్యపరంగా పరీక్షలు చేయించి వారి వివరాలు పొందు పరుస్తారన్నా రు. అదే సమయంలో తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్, పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తారన్నారు. విద్యాసంస్థల ప్రాంగణంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యా యులు బృందం ఫోటోలు తీసుకోవడం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిటికంటే ముఖ్యంగా తల్లిపేరుతో ఒక మొక్కను విద్యార్థికి అందజే స్తారని..అది పెంచే బాధ్యత వారిదేనన్నారు. అందుకే ఇందుకోసం గ్రీన్ పాస్ పోర్ట్ కూడా ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

గ్రీన్‌పాస్ పోర్టును చూపుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపులు త్వరితగతిన పూర్తి కావాలి

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, జులై 9 ప్రభాతవార్త

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వ భూముల కేటాయి ంపులు త్వరితగతిన పూర్తి కావాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయ ణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంత పురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ సెక్టార్‌పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా రిజిస్టర్, డిఎస్ఓ, తహశీల్దార్లు, ఆర్ఎస్‌డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 544డికి సంబంధించి తాడిపత్రి మండలంలో అధిక శాతం భూమి సేకరణ పెండింగ్ వుందని, వాటికి సంబంధించిన ప్రతిపాద నలు వారంలోగా పంపించాలన్నారు. ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి యాడికి మండలంలో కొంత ప్రభుత్వ భూమిని అప్పగించడం జరగగా, మిగతా భూమికి సంబంధించి రెండు వారాల్లోపు ప్రతిపా దనలు పంపించాలని ఆదేశించారు. ఏపిఐఐసికి సంబం ధించి గార్లదిన్నె మండ లం కనుంపల్లి గ్రామ ంలో అర్హులైన పట్టాదారులకు ఆర్డీఓ ద్వారా నష్టపరిహారం చెల్లించా లని, ఇందుకు సంబంధించి రెండు రోజుల్లోపు ప్రతిపాద నలు సిద్ధం చేసి పంపిం చాలని సూచించారు. రెవెన్యూ సమ స్యల పరిష్కారానికి అధికారులు దృష్టిపె ట్టాలని, సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ రిసెప్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

జగన్ భయపెట్టాలి అనుకుంటే నిలువెత్తు ధైర్యాన్ని భయపెట్టినట్లు అవుతుంది

రైతులను రౌడీషీటర్లగా చంద్రబాబు ఎలా చిత్రీకరిస్తారు - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ ధ్వజం

అనంతపురం, జులై 9, (ప్రభాతవార్త బ్యూరో)

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని భయపెట్టాలంటే నిలువెత్తు ధైర్యాన్ని భయపెట్టినట్టేనని... ఆ ప్రయత్నం చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మాజీ మంత్రి, వైసిపి నేత డాక్టర్ సాకే శైలజానాథ్ విజ్ఞప్తి చేశారు. రైతులను రౌడీషీటర్లుగా చిత్రీకరించడానికి చంద్రబాబుకు మనసు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. బుధవారం అనంతపురం జిల్లా కేం ద్రంలో జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ చిత్తూరు జిల్లా బంగారు పాల్యం లో జగన్ పర్యటనలో రైతులపై లాఠీచార్జి చేయడం మీద ఆయన తీవ్రంగా స్పందించారు. మామిడి పంటకు కేవలం రెండు రూపాయలు ధర మాత్రమే ఉందని రోడ్డు మీద పారేసిన సంఘటనలు మీకు గుర్తు లేవా అని ప్రశ్నించారు. మీరు మామిడి రైతులకు గిట్టుబాటు ధరకు కల్పించి ఉంటే బంగారు బాల్యం కు జగన్ ఎందుకు వస్తారని ప్రశ్నించారు. అసలు మీ హయాంలో ఏ పంటకు గిట్టుబాటు ధర ఉందో సమాధానం చెప్పాలన్నారు. గతంలో నాతో గేమ్స్ ఆడొద్దని రాజశే ఖర్ రెడ్డి చంద్రబాబుకు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే వైఎస్ఆర్ బిడ్డ అయినా జగన్ తో కూడా గేమ్స్ ఆడొద్దన్నారు. జగన్‌ని భయపెడుదామని అనుకుంటే అది మీ అవివేకమ న్నారు. ఆయన వెంట నడిచేందుకు కోటి మంది సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వచ్చే దెన్నడు

(మొదటి పేజీ తరువాయి) చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా ఉన్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు మహిళలు, రైతులు, కూలీలు, గ్రామీణులు, వికలాంగులు, క్రీడాకారులు, తదితర వర్గాల వారికి వివిధ రూపాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ఏడాదికి 350 నుంచి 500 కోట్ల రూపాయలతో వివిధ పథకాలను, పాలక ప్రభుత్వాల సహకారంతో ఆర్డిటి నిర్వహిస్తూ వస్తోంది. ఆర్డిటి డైరెక్టర్ మాంఛోఫెర్రర్ నేతృత్వంలో వివిధ విభాగాల డైరెక్టర్లు, ఆర్డిటి సిబ్బంది, ఇతర ఎన్జీఓల సహకారంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనికంతటికి కారణం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులతో విదేశాల నుంచి నిధులు రావడం వల్లే ఉమ్మడి అనంతపురం జిల్లా కర్నూలు, ప్రకాశం, మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లో ఆర్డిటి అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సేవలు అపారం. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వ హోం శాఖ అనుమతులను నిలుపుదల చేసింది. దేశంలోని పలు సంస్థలకు ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను రద్దు చేసినట్లే ఆర్డిటికి సైతం రద్దు చేసింది. విదేశీ నిధుల మళ్లింపు, ఆసుపత్రి నిధులను సంబంధిత అకౌంట్లకు బదిలీ చేయకపోవడం తదితర కారణాలు చూపుతూ ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను కేంద్రం నిలుపుదల చేసింది. ఈ విషయంలో జిల్లాలో పెద్ద ఎత్తున వివిధ వర్గాల ప్రజలు ఉద్యమించి ఆర్డిటికి అండగా నిలిచారు. రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఆర్డిటి విషయంలో స్పందించాయి. చివరకు అధికార కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి కూడా స్పందించి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను పునరుద్దరించాల్సిందే అంటూ గట్టిగా పట్టు పట్టింది. వైసిపి కూడా తనదైన శైలిలో స్పందించింది. అనంతపురం మాజీ ఎంపి తలారి రంగ య్య, ఇతర వైసిపి నేతలు కళ్యాణ దుర్గం ప్రాంతంలో పాదయాత్ర చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. ఈ నేపథ్యం లో కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి పెరిగింది. బిజ